# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



సంపుటి : 14 సంచిక : 341 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 30-11-2025 పేజీలు : 12 వెల రూ.3/


## ‘ఆపరేషన్ సాగర్ బంధు’..

**శ్రీలంకకు 12 టన్నుల సహాయ సామగ్రిని పంపిన భారత్**

**దిత్వా తుపాన్ బాధితుల కోసం శ్రీలంకకు భారత్ భారీ సాయం**

**వాయుసేన విమానంలో 12 టన్నుల సహాయ సామగ్రి తరలింపు**

**ఇప్పటికే నౌకల ద్వారా రేషన్, నిత్యావసరాల పంపిణీ**




హైదరాబాద్,**నవంబర్ 29:**
దిత్వా తుపాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన పొరుగు దేశం శ్రీలంకకు భారత్ తన సహాయ సహకారాలను విస్తరించింది. ‘ఆపరేషన్ సాగర్ బంధు’లో భాగంగా భారత వాయుసేనకు చెందిన సీ-130జే విమానం శనివారం సుమారు 12 టన్నుల సహాయ సామగ్రితో కొలంబోలో ల్యాండ్ అయింది. మిగతా 2లో...

## కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

**కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ**

**ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు**

**2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి**



బెంగళూరు,**నవంబర్ 29:**
కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య,మిగతా 2లో...

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్,**నవంబర్ 29:**
గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన మిగతా 2లో...

## ఎమ్మిగనూరు రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..

- కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం
- రెండు కార్లు ఢీకొని ఐదుగురు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు.. ముగ్గురికి తీవ్ర గాయాలు
- ఘటనపై సీఎం చంద్రబాబు విచారం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు



**కర్నూలు** జిల్లాలోని ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు కార్లు వేగంగా ఢీకొన్న ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ హృదయ విదారక ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రమాద వార్త తెలియగానే సీఎం చంద్రబాబు స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు తక్షణమే అత్యుత్తమ వైద్య సహాయం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతులంతా కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారని అధికారులు గుర్తించి సీఎంకు నివేదించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..**

**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**

**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**



## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం**

**చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు**

**అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు**

**వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హన్మకొండ,**నవంబర్ 29:**
వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా మిగతాది 2లో...

## ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ



**ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!**

**ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని వెల్లడి**

**సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరునే బప్పంగా పెట్టినట్లు వెల్లడి**

హైదరాబాద్,**నవంబర్ 29:**
పైరసీ వెబ్‌సైట్లు ‘ఐబొమ్మ’, ‘బప్పం’ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. మిగతా 2లో...

## రేపటి నుంచి పార్లమెంట్




న్యూఢిల్లీ **నవంబర్ 29:**
పార్లమెంటు శీతాకాల సమావేశాలు రేపటి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకు జరిగే ఈ సమావేశాల్లో పది బిల్లులను ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాబితా చేసింది. మొత్తం 19 రోజులు సాగే ఈ సమావేశాల్లో 15 రోజులు ఉభయసభలు భేటీ కానున్నాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది.

## దూసుకొస్తున్న దిత్వా తుపాన్

**మూడురోజుల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన విపత్తుల నిర్వహణ సంస్థ**



అమరావతి:
దిత్వా తుఫాను ఆంధ్రప్రదేశ్ వైపునకు దూసుకుని వస్తోంది. దీంతో పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.మిగతా 2లో...

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా నేవీ డే ‘సర్గమ్ 2025’

**- నేవీ డే సన్నాహక కార్యక్రమాల్లో అలరించిన నేవీ బ్యాండ్**




విశాఖపట్నం**నవంబర్ 29**
డిసెంబర్ 4వ తేదీన జరగబోయే నేవీ డే ఉత్సవాలకు ముందస్తుగా తూర్పు ప్రాంత నావికాదళ కమాండ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సర్గం 2025 - ఇండియన్ నేవల్ సింఫనిక్ ఆర్కెస్ట్రా కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం సాయంత్రం సముద్రిక ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. మిగతా 2లో...

## రెండు కార్లు ఢీ 5 మంది మృత్యువాత

- కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి
- మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు





కర్నూలు,**నవంబర్ 29:**
కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.మిగతా 2లో...



# రెండు కార్లు ఢీ

(మొదటి పేజీ తరువాయి)

రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# దూసుకొస్తున్న దిత్వా తుపాన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతానికి ఇది కారైకాల్‌కి 150 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 280 కిలోమీటర్లు, చెన్నైకి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతుందని వివరించారు. ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుఫాను చెన్నైకి అతి సమీపానికి వస్తుందని వివరించారు. ఈరోజు రాత్రికి తుపాను 60కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పుకొచ్చారు. తీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ ఆయా ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. మూడు రోజుల్లో ఏపీలో కొన్నిచోట్ల భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ, ఇంకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల వరకు తుఫాను తీరం దాటే పరిస్థితి లేదని అన్నారు. తీరం దాటకుండానే తుఫాను క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆదివారం తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరారు. మూడు రోజులపాటు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు.

# 'ఆపరేషన్ సాగర్ బంధు'..

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. "ఆపరేషన్ సాగర్ బంధు కొనసాగుతోంది. టెంట్లు, టార్పాలిన్లు, దుప్పట్లు, పరిశుభ్రత కిట్లు, తినడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలతో కూడిన 12 టన్నుల సామగ్రి కొలంబో చేరింది" అని ఆయన తెలిపారు.నిన్న కూడా భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకల ద్వారా శ్రీలంకకు అత్యవసర సహాయాన్ని అందించారు. ఈ నౌకల ద్వారా 4.5 టన్నుల పొడి రేషన్, 2 టన్నుల తాజా రేషన్‌తో పాటు ఇతర నిత్యావసరాలను బాధితులకు పంపిణీ చేసినట్లు కొలంబోలోని భారత హైకమిషన్ పేర్కొంది.దిత్వా తుపాన్ వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం ప్రకటించారు. "మా సమీప సముద్ర పొరుగు దేశానికి సంఘీభావంగా అత్యవసర సహాయ సామగ్రిని పంపాము. అవసరమైతే మరింత సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. 'నైబర్‌హుడ్ ఫస్ట్' పాలసీకి కట్టుబడి కష్టకాలంలో శ్రీలంకకు అండగా నిలుస్తాం" అని ఆయన స్పష్టం చేశారు

# ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

అతడి రెండో విడత కస్టడీముగిసింది.పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు.ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

# కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు.అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్టానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టి పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్దరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళు న్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ÷నైల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు..**

**మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ**

**వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు**

హైదరాబాద్,**నవంబర్ 29:** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.

డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

ఇదిలా ఉండగా, వికారాబాద్ తాండూరు మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 7 గంటలు దాటినా కొనసాగింది. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ పత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసు

- సుబ్రహ్మణ్యం రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు
- లంచాలు తీసుకుని సహకరించిన టీటీడీ జీఎం సుబ్రహ్మణ్యం
- సిట్ విచారణలో వెలుగులోకి వచ్చిన కీలక ఆధారాలు
- కల్తీ అని తెలినా నివేదికను దాచిపెట్టిన అధికారి
- అర్హత లేని డెయిరీలకు కాంట్రాక్టులు కట్టబెట్టిన వైనం

**తిరుమల** శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించే నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ వ్యవహారంలో టీటీడీ కొనుగోళ్ల విభాగం జనరల్ మేనేజర్‌గా పనిచేసిన ఆర్ఎస్ఎస్వీఆర్ సుబ్రహ్మణ్యం కీలక పాత్ర పోషించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. అర్హత లేని డెయిరీ సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు ఆయన లక్షల్లో లంచాలు తీసుకున్నారని సిట్ తన రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఈ కేసులో అరెస్టయిన సుబ్రహ్మణ్యం ప్రస్తుతం టీటీడీలో ఈఈగా పనిచేస్తున్నారు.

సిట్ విచారణ ప్రకారం, సుబ్రహ్మణ్యం 2021 జులై నుంచి 2023 నవంబర్ మధ్య కాలంలో పలుమార్లు లంచాలు స్వీకరించారు. భోలేబాబా, వైష్ణవి, మాల్గంగా వంటి డెయిరీ సంస్థల ప్రతినిధుల నుంచి రూ.3.50 లక్షల నగదు, రూ.50 వేల విలువైన శాంసంగ్ ఫోన్, రూ.16,700 విలువైన వెండి ప్లేటు, వెండి నాణేలు తీసుకున్నట్లు తేలింది. ఈ డెయిరీల ప్లాంట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయకుండానే, వాటికి అన్ని అర్హతలు ఉన్నాయని సుబ్రహ్మణ్యం సభ్యుడిగా ఉన్న సాంకేతిక కమిటీ నివేదిక ఇచ్చింది. దీంతో ఆ సంస్థలకు సులభంగా కాంట్రాక్టులు దక్కాయి.ఈ కుంభకోణంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, సరఫరా అవుతున్న నెయ్యిలో కల్తీ జరిగిందని ప్రయోగశాల నివేదిక వచ్చినా సుబ్రహ్మణ్యం దానిని తొక్కిపెట్టారు. మైసూరులోని సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్‌లో పరీక్షించగా నెయ్యిలో వెజిటేబుల్ ఆయిల్స్ కలిపినట్లు స్పష్టమైంది. ఈ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లకుండా, కల్తీ నెయ్యి సరఫరాను యథావిధిగా కొనసాగించారు.గతంలో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ ఇచ్చిన ఫిర్యాదుతో భోలేబాబా డెయిరీకి అర్హత లేదని సుబ్రహ్మణ్యం కమిటీనే నివేదిక ఇచ్చింది. అయితే, ఆశ్చర్యకరంగా ఆ తర్వాత అదే సంస్థకు నెయ్యి సరఫరా కోసం సుబ్రహ్మణ్యం ఆర్డర్లు జారీ చేయడం ఆయన ప్రమేయాన్ని స్పష్టం చేస్తోందని సిట్ అభిప్రాయపడింది.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా నేవీ డే 'సర్గమ్ 2025'

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ కి విశాఖపట్నం విమానాశ్రయంలో నేవల్ ఆఫీసర్లు రజనీష్ శర్మ, కిషోర్, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, వంశీ కృష్ణ యాదవ్, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఈస్టర్న్ నావల్ కమాండ్ లోని శౌర్య అతిథి గృహం చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులతో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సమావేశమయ్యారు. అనంతరం పవన్ కళ్యాణ్ సముద్రిక చేరుకున్నారు. చీఫ్ అడ్మిరల్ సంజయ్ భల్లా, ఆయన సతీమణి ప్రియా భల్లా స్వాగతం పలికారు. అలరించిన నేవీ బ్యాండ్‌సర్గం 2025లో భాగంగా తూర్పు ప్రాంత నావికాదళ సింఫనీక్ బ్యాండ్ లయబద్ధంగా చేసిన సంగీత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మ్యూజిక్ కంపోజర్, ఈస్ట్రన్ నావెల్ కమాండ్ బ్యాండ్ డైరెక్టర్ సతీష్



ఛాంపియన్, ఈస్ట్రన్ నావెల్ బ్యాండ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ లు లయబద్ధంగా సంగీతానికి దర్శకత్వం వహించగా, దేశభక్తి గీతాలు, హిందీ పాటలతో పాటు ఎన్విరాన్మెంట్ సంబంధిత అంశాలపై కూడా ఈస్ట్రన్ నేవీ బ్యాండ్ చేసిన సంగీతం అందరిని ఆకట్టుకుంది. సుమారు గంటకు పైగా చేసిన ఈ సంగీత విన్యాసాలు అందరిని సమ్మోహితం చేశాయి. ఈ కార్యక్రమానికి

ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లయన్ కింగ్ మ్యూజిక్ మెమొంటోను శరత్ కుమార్ సింగ్ బాబుకి అందజేశారు. తూర్పు ప్రాంత నావికాదళ



కమాండ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా చేతుల మీదుగా ముఖ్యఅతిథి పవన్ కళ్యాణ్ టోకెన్ ఆఫ్ రెమెంబెన్స్

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని



ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.

మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయం

## -కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు తిక్కారెడ్డి



**ఆదోని రూరల్ పల్లె వెలుగు నవంబర్ 29**

మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో రైతన్న మీ కోసం రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్, గౌరవనీయులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం ముఖ్యఅతిథిగా కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు తిక్క రెడ్డి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతుల సంక్షేమం మరియు వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించి పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు.అలాగే వ్యవసాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతులకు అవసరమైన పరికరాలు, సహాయాలు సమయానుసారంగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, ఎల్ ఎల్ సి టీవీ చైర్మన్ రామస్వామి, జై శంకర్, రంగన్న, ఆదోని టౌన్ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, బసవరాజు, నాగరాజు, రమేష్, ధన సింగ్, రాముడు, సదేష్, భగవాన్ సింగ్, హనుమాన్ సింగ్, వీరసింగ్, లక్ష్మన్న, బాలు, రాజబాబు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం

## రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం అని, ఆ మేరకు ఆస్పత్రిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తామని మంత్రి టి.జి.భరత్ తెలిపారు. శనివారం ఉదయం సర్వజన ఆసుపత్రిలో రూపాయలు 41 లక్షలు ఖర్చుతో ఆధునీకరించిన 4 గదుల పేయింగ్ బ్లాక్ ను పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ప్రారంభించారు. అనంతరం మంత్రి టి.జి.భరత్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ... కర్నూలు సర్వజన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం పేయింగ్ బ్లాక్ లో నాలుగు గదుల సముదాయాన్ని ఆధునికరించి ప్రారంభించామని , ఇందులో ఒకటి సూట్ రూము, మిగిలినవి మూడు ఏసీ గదులని , ఇవి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ఉన్నాయని, డబ్బులు చెల్లించి వినియోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటాయని తెలిపారు.ఇంకా ఆస్పత్రిలో అవసరం మేరకు వివిధ విభాగాల్లో ఆధునిక పేయింగ్ బ్లాకులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ నుండి ఎంతోమంది ప్రఖ్యాత డాక్టర్లుగా దేశ విదేశాల్లో సేవలు చేస్తున్నారని తెలిపారు. వారి సలహాలు మరియు ప్రముఖ డాక్టర్లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో తీసుకొని వారి సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ప్రముఖ వైద్యులు సేవలు అందిస్తూ ఉన్నందున మరియు మంచి సౌకర్యాలు ఉన్నందున ప్రక్క నున్న రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వైద్య సేవలు పొందడానికి వస్తూ ఉంటారని వారికి అన్ని సేవలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు టర్మ్ లు పనిచేయగలిగితే గుజరాత్ ప్రభుత్వం లాగా ఆంధ్రప్రదేశ్ కూడా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ... నూతన పేయింగ్ బ్లాక్ మంత్రి అందించిన రూ. 41 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు ఉండటం వలన వీటిని ఐసీయూ లాగా కూడా వినియోగించుకోవచ్చని, డబ్బులు చెల్లించ గల వారికి అందుబాటులో ఉండే విధంగా చార్జెస్ ఉంటాయని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు...మాట్లాడుతూ ప్లేయింగ్ బ్లాక్ విషయం మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి తమ టి.జి.వి సంస్థ నుండి సిఎస్ఆర్ ఫండ్స్ రూపంలో రూ 41 లక్షల నిధులు అందించి ప్రస్తుతం ఈ బ్లాక్ ఏర్పడడానికి మంత్రి భరత్ కారకులయ్యారని , మూడు నెలల లోపల ఈ పనులు పూర్తయ్యాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ , డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీబాయి, సి ఎస్ ఆర్ ఎమ్ పద్మజ , ఆర్ ఎం ఓ వెంకటరత్నం ,డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , రఘునాథ్ రెడ్డి , జగదీష్ , ప్రదీప్ , ఏపీఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల పట్టణములో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థల నాయకులు పాల్గొని కొవ్వొత్తులతో పూలే కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వేణుగోపాల నాయుడు (బి సి సంఘం ) అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న నాయకులు: వేణుగోపాల నాయుడు( బీసీ సంఘం జిల్లా నాయకులు) కడియం సాంబశివుడు (మాల మహానాడు నాయకుడు), అబులైస్ (ముస్లిం జేఏసీ నాయకుడు), సమద్ సార్ (జమాతే ఇస్లామీ హింద్), చింతల మోహన్ రావు, మస్తాన్ (కాంగ్రెస్ పార్టీ నాయకులు), ఎజాస్ హుస్సేన్, హనీఫ్, నూరుల్లా, సోహెల్ (ఎఫ్ డి సి ఐ), వెంకట శివుడు (వాల్మీకి సంఘం), సర్వయ్య (దళిత సంఘం),వేణుగోపాల్ నాయుడు (బీసీ సంక్షేమ సంఘం), నూర్ భాషా, వెంకటేశ్వర్లు (రిటైర్ టీచర్), రమణయ్య గౌడ్, జీవన్, సతనం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ నాయుడు (బిసి సంక్షేమ సంఘం) మాట్లాడుతూ మహాత్మా జ్యోతి పులే , సావిత్రిబాయి పూలే , ఫాతిమా షేక్ మహిళల మరియు అణగారిన వర్గాల విద్య కొరకు భారతదేశంలో విశేష కృషి చేశారని వారిని గుర్తు చేసుకుంటూ ముందు తరాలు కూడా విద్య పట్ల మక్కువ చూపాలని పేర్కొన్నారు. పెద్ద కులాలకు చెందినవారు అణగారిన వర్గాలను చదువుకోకుండా అడ్డుకున్న ఆ రోజుల్లోనే ఆయన గట్టిగా నిలబడి వారి విద్యకు ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. అబ్దుల్ సమద్ (జమాతే ఇస్లామీ హింద్) మాట్లాడుతూ పూలే మహిళా విద్యకు చేసిన కృషి భారత చరిత్రలో అపూర్వమని వ్యాఖ్యానించారు. ఆయన ప్రారంభించిన పాఠశాలలు, గ్రంథాలు, సామాజిక అవగాహనా ఉద్యమాలు దేశాన్ని పురోగతిపథంలో నడిపాయని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, సేవ అనే విలువలను పాటించాల్సి ఉందన్నారు. ఎజాస్ హుస్సేన్ (ఎస్ డి పి ఐ నాయకుడు) మాట్లాడుతూ పూలే



దృష్టి సమాజంలోని అణగారిన వర్గాలకు శక్తివంతమైన స్వరం ఇచ్చిందని అన్నారు. నేటికీ దళితులు, బీసీలు, మైనార్టీలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు పూలే చూపిన పోరాట పంథా మార్గదర్శకమని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా పనిచేస్తేనే పూలే కలలు నిజమవుతాయని ఆయన అన్నారు. అబులైస్ (ముస్లిం జేఏసీ నాయకుడు) మాట్లాడుతూ పూలే సంస్కరణలు అన్ని వర్గాల ప్రజలకు సమానత్వపు హక్కులపై అవగాహన కలిగించాయని, మైనార్టీలు-దళితులు-బీసీల, అభ్యున్నతి కోసం స్త్రీ విద్య, ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తోందని చెప్పారు. సమాజం అభివృద్ధి చెందాలంటే పూలే సిద్ధాంతాలను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువతరం ఆయన ఆత్మ కథను తప్పక చదవాలని అన్నారు. కడియం సాంబశివుడు (మాల మహానాడు నాయకుడు) మాట్లాడుతూ పూలే ఈ దేశానికి సమానత్వం, విద్య, స్వాభిమానానికి మార్గదర్శకులని ఆయన పేర్కొన్నారు. కులం, మతం, వర్గం అనే తేడాలకి అతీతంగా అందరికీ విద్య చెరగని ఆయుధమని పూలే చూపించిన మార్గం నేడు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పూలే సేవలను స్మరించుకుని, ఆయన చూపిన విద్య%-సమానత్వం-సామాజిక న్యాయం మార్గదర్శకాలపై నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగించారు.

# కూటమికి మరో మారు అవకాశం ఇవ్వండి

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 29:** పేద ప్రజల సంక్షేమం రైతుల అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మరోమారు అవకాశం ఇవ్వాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. రైతు సంక్షేమం అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని బుడ్డా కొనియాడారు. కూటమి ప్రభుత్వంలోని గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి సూత్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నీటి భద్రత, ఆహారిత, సాంకేతిక వ్యవసాయం ఆహార సంస్కరణల కొరకు ప్రభుత్వం మద్దతు తెలుపుతున్న విషయాలను ప్రజలకు వివరించారు. ఇంటింటా తిరిగి బాబు ప్రభుత్వం రైతు భరోసా ద్వారా లబ్ధి పొందిన రైతులను విచా రించారు. ప్రభుత్వం పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నారు అంటూ రైతులను ఎమ్మెల్యే బుడ్డా ప్రశ్నించారు. గ్రామంలో పలు సమస్యలను స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పరమటూరు గ్రామంలో దశాబ్దాల కాలం నుండి ఆర్టిసి బస్సు తిరగడం లేదని, ఈ విషయాన్ని అప్పట్లో బుడ్డ రాజశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు గుర్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనతికారంఎమ్మెల్యేగా ఎన్నికైన అనతికాలం లోనే నంద్యాల ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకం ఏర్పాటు చేసి చాలా రోజులైందని ప్రస్తుతం అది శిథిలమైపోయిందని స్థానిక యువ నాయకుడు రేగటి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామంలో నూతన రక్షిత మంచినీటి సరఫ పథకం ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా అక్కడే ఉన్న గ్రామీణ నీటి సరఫరా విభాగం సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనరసింహాతో మాట్లాడారు. నీటి సరఫరా పథకానికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీ నరసింహాతో పాటు, పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

## - నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్

## - రహదారుల విస్తరణ పనులు మరింత వేగవంతం చేయండి

## - పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్ అభివృద్ధికి ప్రతిపాదనలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, టెండర్ల ద్వారా పనులు పొందినప్పటికీ ప్రారంభించని గుత్తేదారులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ అధికారులకు ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల్లో పిపిపి ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలు, కార్పొరేషన్‌కి ఆదాయం వచ్చేలా రూపకల్పన చేసిన ప్రతిపాదనలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు వివరించారు. తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉన్నప్పటికీ జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అలసత్వం వహిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత తగదని హితవు పలికారు. ఇతర శాఖలతో సమన్వయం పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, కల్లూరు దర్వాజ వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంపునకు కృషి చేయాలని, ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, నగర అభివృద్ధి విషయంలో ఏ అవకాశాన్నీ వదలకుండా ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను ఆకర్షణీయంగా, అధునాతన సాంకేతిక అంశాలతో ఆహ్లాదకర వాతావరణంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల అభివృద్ధికి ఐకానిక్ టవర్, భవన సముదాయాల ఏర్పాటు వంటి అంశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ సీపీ బి.వెంకటరమణ, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏపీయస్‌పిడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 28 మందికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి

## బండి ఆత్మకూరు డిప్యూటీ ఎంపీడీవోగా చంద్రమౌళి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 29 :** జిల్లాలో సీనియర్ అసిస్టెంట్లు, గ్రేడ్ వన్ కార్యదర్శులుగా పనిచేస్తున్న 28 మంది ఉద్యోగస్తులను డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఉత్తర్వులు జారీ చేశారు. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తబ్బిబ్బు వీర చంద్రమౌళి కి డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న చంద్ర మౌళిని బండి ఆత్మకూరు డిప్యూటీ ఎంపీడీవో గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ పై చంద్రమౌళి డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తారు. ఆయన నియామకం పట్ల స్థానిక ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.



సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించడం అభినందనీయం.

# పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్**

నేడు నంద్యాల జిల్లాలో రిటైర్మెంట్ కాబడిన పోలీసులకు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో, సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవివీరమణ పొందడం అభినందనీయమని, మీ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు.

**నేడు పదవి విరమణ పొందిన వారి వివరాలు**

1) జి.ముకుందారెడ్డి హెడ్ కానిస్టేబుల్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నంద్యాల 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో నియామకం పొందడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తూ సుదీర్ఘకాలం అనగా 37 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలందించడం జరిగింది. 2) ఈ.నాగేంద్రుడు ఆర్ముడు రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ నంద్యాల. 1994 సంవత్సరంలో పోలీస్ శాఖలో ఏపీ ఎస్పీ కానిస్టేబుల్ గా నియమించడం జరిగింది. అనంతరం 2009 సంవత్సరంలో ఆర్ముడు రిజర్వ్ కన్వర్షన్ పొంది 2020 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందడం జరిగింది.సుమారు పోలీస్ శాఖకు 31 సంవత్సరాలు సేవలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబద్దత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. మీరు సుదీర్ఘకాలం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీసు శాఖకు సేవలందించడం ఎంతో గర్వంగా ఉందని,మీరందరూ పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి , జిల్లా సాయుధ బలగాల డీఎస్పీ శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణపై సమావేశం

## జిల్లా కలెక్టర్ రాజకుమారి




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, వై.శ్రీహరి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎస్సీ, ఎస్టీ కోర్టు, కర్నూలు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహణ

## ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 5 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందని, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు విద్యార్థులు, తల్లితండ్రులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మెగా PTM (పేరెంట్ టీచ´ర్స్ మీటింగ్) 3.0 అంశంపై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 డిసెంబర్ 5 వ తేదీన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు అన్నీ కలిపి మొత్తం 1468 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో రగబోతుందన్నారు.... ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను, తల్లి తండ్రులను , పూర్వ విద్యార్థులను, సామాజిక కార్యకర్తలకు, దాతలను ఆహ్వా నిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు...ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే వేదిక ఈ కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, వారి మానసిక వికాసం ఎలా ఉంది, ఎక్కడ బలహీనంగా ఉన్నారు, స్పోర్ట్స్ లో ఎలా ఉన్నారు, ఏ విషయాలలో బాగా సపోర్ట్ చేస్తే పైకి వచ్చే అవకాశం ఉంటుందనే విషయాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియచేయడంతో పాటు విద్యార్థులకు సం బం ధిం చిన విషయాలను తల్లితండ్రుల నుండి తెలుసుకుని పరస్పరం విద్యాభివృద్ధి కి కృషి చేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు. విద్యా ర్థుల ప్రగతి, ప్రవర్తనపై చర్చ జరుగుతుందన్నారు.



తల్లిదండ్రులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందచేసి విద్యార్థుల హాజరు, మార్కుకు, ఆరోగ్య వివరాలను అందచేయడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయని, కిట్ కు, సైన్స్ ప్రాజెక్టుల వంటి ఎగ్జిబిషన్ ల ప్రదర్శనలు ఉంటాయన్నారు.. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 13 రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 5 వ తేదిన ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా అమ్మాయిలు సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేసుకోవాలనే అంశం మీద అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డ్రాప్ ఔట్ శాతం ఎక్కువగా ఉందని, వాటిని తగ్గించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి డ్రాప్ ఔట్ శాతం తగ్గించాలని సూచించమన్నారు. అదే విధంగా బాల్య వివాహాలు చేస్తే ఎటువంటి సమస్యలు తలెత్తుతాయి అనే విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామన్నారు. ముఖ్యంగా 7, 8, 9 వ తరగతి విద్యార్థులకు బాల్య వివాహాల పై, సెల్ఫ్ డిఫెన్స్, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ల మీద పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని హెడ్ మాస్టర్ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. ప్రతి పాఠశాలల్లో ఒక మహిళా ఉపాధ్యాయురాలిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇళ్లలో పిల్లలకు పెళ్లి విషయం గురించి చర్చిస్తున్నట్లయితే, ఆ విషయాన్ని నోడల్ అధికారికి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు .. డ్రాప్ ఔట్ తగ్గడంతో పాటు 10 వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. డిసెంబర్ 5వ తేదీ నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తి అవగానే 10 వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా 100 రోజుల ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సాయంత్రం సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేసి, ఎక్కువ సేపు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.. అంతకు ముందు కలెక్టర్ ఎమ్ఈఓ, హెడ్ మాస్టర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు.ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష పిఓ లోక్ నాథ్ పాల్గొన్నారు.

# దీక్షకు మద్దతు తెలిపిన ముస్లిం మైనార్టీ సోదరులు

## పక్కనియోజకవర్గ నాయకులకు సవాల్ విసిరిన బిజెపి నాయకుడు మధుసూదన శర్మ





**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 29**

ఆదోని జిల్లా కావాలని అలాగే ఆదోని నియోజకవర్గాన్ని నాలుగు మండలాలుగా చేయాలని గత పదిహేను రోజులుగా ఆదోని ప్రజలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు మద్దతు తెలపడానికి వచ్చిన మున్సిపల్ కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, చిన్న,ఎవి సురేష్, ఈ సందర్భంగా బిజెపి నాయకుడు మధుసూదన శర్మ మాట్లాడుతూ ఈరోజు ఆదోని పట్టణములోని ముస్లిం మైనారిటీ సోదరులు రిలే నిరాహారదీక్షలో పాల్గొనడం చాలా మంచి శుభపరిణామం అని, వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మధుసూదన శర్మ తెలిపారు.అలాగే గత వారము రోజులుగా పక్క నియోజకవర్గ నాయకులు టూరిస్టుల మాదిరిగా ఆదోనిలో తమ సొంత పనులకోసం, లేదా పెళ్ళిళ్ళకు, శుభకార్యాలకు ఆదోనికి వచ్చి సొంత వ్యవహారాలు ముగించుకుని పనిలో పనిగా పబ్లిసిటీ కోసం ఆదోని ప్రజలు స్వచ్ఛందంగా చేస్తున్న దీక్షా శిబిరానికి చేరుకుని మా నియోజకవర్గాల తరుపున కూడా ఆదోని జిల్లా కావాలని కోరుకుంటున్నామని ఉపన్యాసాలు ఇవ్వడమే కాకుండా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పైన కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పైన విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అసెంబ్లీలో సమావేశంలో మాట్లాడుతూ మా ఆదోని అభివృద్ధి చెందాలంటే ఆదోని పట్టణాన్ని జిల్లా కేంద్రంగా చేస్తూ నాలుగు మండలాలుగా చేయాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షములో అడగడం జరిగింది.అలాగే మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చి ఖచ్చితంగా ఆదోని ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరడం జరిగిందని మధుసూదన శర్మ తెలిపారు.ఈ విషయాలను తెలుసుకోకుండా పక్క నియోజకవర్గ వైసిపి నాయకులు ఆదోని ప్రజలు చేస్తున్న దీక్షా శిబిరానికి వచ్చి ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యేని, మాజీ ఎమ్మెల్యేని విమర్శలు చేస్తూ మాట్లాడ్డం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.ఆదోని జిల్లా కావాలని మీకు చిత్తశుద్ధి ఉంటే మీరు వచ్చేటప్పుడు మీ వెంట కనీసం రెండు మూడు వాహనలలో అయిన మీ నియోజకవర్గ ప్రజలను వెంటబెట్టుకొని వచ్చి దీక్షా శిబిరం లో కూర్చోపెట్టి మీ వెంట కలిసి రాని మీ నియోజకవర్గ నాయకులను మీరు విమర్శలు చేసుకోవాలి గాని ఆదోని నియోజకవర్గ నాయకులను విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

# ఎమ్మిగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం ఐదుగురు అక్కడికక్కడే మృతి

## ప్రమాదానికి కారణం పొగమంచే





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 29**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్ కొండ మలుపు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఎమ్మిగనూరు నుంచి ఆదోని నుంచి ఎదురుదురుగా వస్తున్నారు రెండు కార్లు ఢీకొనడంతో (వెంకటేశప్ప), 76 (సతీష్ కుమార్) 34 (మీనాక్షి) 32(బణీత్ గౌడ) 5 సం,(రిత్విక్), 4 తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు, మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఎమ్మిగనూరు నుండి ఆదోని వైపుకు వెళ్తున్న హైదరాబాద్ నుండి వస్తున్న (విజయనగరం వాసులు) FORTUNER (AP39SS2020), అయితే తరచూ అదే ప్రదేశంలో ప్రమాదాలకు గురి కావడం, మలుపు చాలా వంపుగా ఉండడం వలన తరచూ అక్కడ ప్రమాదాలు చాలా చోటు చేసుకున్న సంఘటనలు చాలానే ఉన్నాయి, ప్రమాదం జరిగిన దగ్గర ఇద్దరు చిన్న పిల్లలు మరణించడం, చూపనులను కంటతడి పెట్టించేంత హృదయ విధారకంగా ఉంది సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు, స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు

## క్రీడా పోటీల్లో ఉపాధ్యాయుల ప్రతిభ



**పాణ్యం నవంబర్ 29 పల్లె వెలుగు :**
పాణ్యం మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆదేశాల మేరకు శనివారం త్రో బాల్,క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈఓ లు కోటయ్య,సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ క్రీడా పోటీలలో 20 మంది మహిళలు,50 మంది పురుషుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పురుషులకు క్రికెట్,మహిళలకు త్రో బాల్ పోటీలను నిర్వహించారు.త్రో బాల్ పోటీలలో మహిళా ఉపాధ్యాయులు 12 మంది,క్రికెట్ పోటీలలో పురుషుల ఉపాధ్యాయులు16 మంది విజేతలుగా నిలిచారు.మండల స్థాయి పోటీలలో ప్రతిభ చూపిన ఉపాధ్యాయులు డివిజన్ స్థాయిలో,జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చూపి పాణ్యం మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని మండల విద్యాధికారులు కోటయ్య,సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులకు తెలిపారు.

## పంటల నుంచి లాభాల దాకా పంచసూత్రాలతో వ్యవసాయంలో విప్లవం

### 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీ.టీ. నాయుడు



**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 29**
ఆదోని మండలం, విరుపాపురం గ్రామంలో జరుగిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీ.టి.నాయుడు పాల్గొని రైతుల ఇంటింటినీ సందర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు, ముఖ్యంగా 'అన్నదాత సుఖీభవ' పథకం, అలాగే వ్యవసాయంలో పంచసూత్రాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ – భూ యజమాని రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.6,000, కలిపి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సాయం అందజేస్తోందని,వ్యవసాయానికి పంచసూత్రాలు–నవశకానికి నాంది నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి ఆర్థిక పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరేకల్ రామకృష్ణ,బసాపురం రామస్వామి,గిడ్డి శంకర్ మరియు పార్టీ కార్యకర్తలు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్లపై గ్రామ సింహాల దాడి (కుక్కలు)ఇండ్ల మధ్య వరాహాల సంచారం (పందులు)





**దొర్నిపాడునవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్**
ప్రతి గ్రామంలోగ్రామ సింహాలైన ఊర కుక్కలు ,చిన్నపిల్లలను ప్రజలను, మూగజీవాలపై ఒక ప్రక్క దాడి చేస్తూ గాయాలపాలు చేస్తుంటే మరో ప్రక్క( పందులు) వరాహాలు గ్రామంలోని ఇండ్ల మధ్యన తిరుగుచున్నాయి, చిన్న పిల్లలను ఎక్కడ కరుస్తాయోఏ వ్యాధి సోకుతుందోనని ప్రజలు భయంతో బేబ్బేలు ఎత్తుతున్నారు, ఉన్నతాధికారులు వీధి కుక్కలను ఊర కుక్కల పై చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్న చర్యలు మాత్రం శూన్యమని చెప్పవచ్చు ఇప్పటికే ప్రజలు డెంగు ,మలేరియా టైఫాయిడ్, వంటి వ్యాధులతో చికిత్సలు పొందుతున్నారు,వీటికి తోడు పందులు ప్రజల మధ్య తిరుగుతూ ఉండడంతో కొత్త వ్యాధులు సోకుతాయనే భయంతో ప్రజలు ఉన్నారు, ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి వీధి కుక్కలపై చర్యలు తీసుకుంటూపందులు గ్రామంలోని ఇళ్ళ మధ్యకు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# పదవి వీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

### సదరన్ రీజియన్ హొంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్**
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని సదరన్ రీజియన్ హొంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. కర్నూలు పిసిఆర్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎమ్ . నరసింహులు శనివారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో హెడ్ కానిస్టేబుల్ ఎమ్. నరసింహులు ను శాలువ, పూలమాలతో హొంగార్డు కమాండెంట్ , ఎఆర్ అడిషనల్ ఎస్పీ లు సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని



సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎమ్. నరసింహులు కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 25 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 25 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు ఆయన పంపిణీ చేశారు. నాగమణికి రూ. 56,512, నూర్ ఖాతూన్ కి రూ. 1,42,625, గుర్రెడ్డి గిరిధర్ రెడ్డి రూ. 35,000, ఉమా మహేశ్వరీ రూ. 60,000, అబ్దుల్ అజీమ్ రూ.32,100, నాసిమున్నీస రూ.40,786, ఇక్బాల్ అహమ్మద్ రూ. 1,06,524, సౌజన్య రూ. 53,905, లక్ష్మీదేవి రూ.75,000, మొల్ల ఫాసియా రూ.30,786, అమీనా బీబీ రూ.32,324, జయమ్మ రూ.20,000, అహ్మద్ ఖాన్ 1,53,327, నఫీజ్ అంజ్యూం రూ.1,24,076, ఉమ్మి ఐమాము రూ.35,227, సుచరిత రూ. 50,000, అహ్మద్ అలీ బాషా రూ.99,810, యోగానంద రూ.35,000, స్నేహ రూ. 42,641, శంషాద్ రూ. 144,658, తస్లీమా బేగం రూ.32100, మహమ్మద్ ఇమాదుద్దీన్ రూ.47,619, మైమున్న బేగం రూ. 47,919, శ్రీవాణి రూ. 27060, ఇజ్రాయిల్ రూ.50,000 చెక్కులు అందించారు. మొత్తం 15 లక్షల 74 వేల 999 రూపాయల విలువ చేసే చెక్కులు బాధితులకు ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

## దేశానికి రైతే వెన్నుముక

### రైతులకు అండగా కూటమి ప్రభుత్వం బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్



**సి బెళగల్ పల్లెవెలుగు నవంబర్ 29**
సి బెళగల్ మండలంలోని మారందొడ్డి గ్రామం లో రైతన్న మీకోసం అనే కార్యక్రమం సి బెలగల్ మండల పార్టీ అధ్యక్షులు మండగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టారు చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు రావాలినీ రైతాంగాన్ని లాభసాటిగా ఆరోగ్యకరంగా మార్చాలని సూచించారు. కార్యక్రమాన్ని ఈనెల 24 నుండి 29 వరకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, కేడీసీసీబీ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు నిర్వహించమని తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరైతు ఇంటిని దర్శించి వ్యవసాయంలో నూతన సాగు విధానాలను అవలంబించాలని రైతులకు వివరిస్తూ ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచేలా, వ్యవసాయంలో తక్కువ నీటితో స్పీకర్ల సాయంతో పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పించలన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎంకిసాన్ సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయంలో రైతుకు పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు మరియు నాయకులు జిక్రియ భాష బోయ సోమన్న, పాండు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 29 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామ సర్పంచ్ ఎలగాల రామచంద్రుడిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం సాయంత్రం పరామర్శించారు. కొద్దికాలం క్రితం సర్పంచ్ రామచంద్రుడు గుండెపోటుకు గురి అయి చికిత్స పొందుతూ ఉన్నారు. ప్రస్తుతం రామచంద్రుడు కోలు కుంటూ ఉన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆయన ఇంటికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ త్వరగా కోలు కోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు

## రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చరిత రెడ్డి



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గని గ్రామంలో రైతన్నల మీకోసం అనే కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి గౌరు చరిత రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు సచివాలయంతో పాటు రైతు సేవ కేంద్రాలను సందర్శించారు. రైతులకు పశువులకు దాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి,మురళీమోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత యాదవ్,హర్షవర్ధన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, అధికారులు, రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

**సి బెళగల్ పల్లెవెలుగు నవంబర్ 29**



కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్ శనివారం సి బెలగల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు తనిఖీల్లో భాగంగా ఫైళ్లను రికా ర్డులను పరిశీలిం చారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు,వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.డ్రంకెన్ డ్రైవ్,ఒపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు.కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు.ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలుచేయాలన్నారు. విజిబుల్‌పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు.సైబర్ నేరాలపై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు.డిఎస్పీ పాటు కోడుమూరు సిఐ తబ్రేజ్ డీఎస్పీ సిసి జయంత్ ఎస్సై వేణుగోపాల్ రాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గూడూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కర్నూలు డిఎస్పీ



**గూడూరు పల్లెవెలుగు నవంబర్ 29**

వార్షిక తనిఖీలో భాగంగా శనివారం గూడూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి బాబు ప్రసాద్ అలాగే రికార్డులను, ఫైళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడమైనది కర్నూల్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జె బాబు ప్రసాద్ మాట్లాడుతూ పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ స్టేషన్కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలన్నారు శాంతి భద్రతలకు విగాతం కలగకుండా గ్రామాలలో గస్తి పెంచాలన్నారు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు అలాగే పాత పోలీస్ స్టేషన్ బిల్డింగును పరిసరాలను పరిశీలించారు.కోడుమూరు సీఐ తబ్రేజ్ మరియు ఎస్సై హనుమంత రెడ్డి పోలీస్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## గూడూరు పట్టణంలోని పూర్తైన కోటి సంతకాల సేకరణ

### ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు కోటి సంతకాలు

### పార్టీ శ్రేణులను అభినందించిన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

**గూడూరు పల్లెవెలుగు నవంబర్ 29**



వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైఎస్ఆర్‌సీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోడుమూరు నియోజకవర్గంలో కోటి సంతకాల కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తితో నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యులు, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణలో కోడుమూరు నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. కోడుమూరు నియోజకవర్గం గూడూరు లో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం పూర్తి అయ్యింది. ఈ మేరకు సంతకాలు చేసిన పత్రాలను కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పార్టీ నేతలు అందజేశారు. లక్ష్యాన్ని ముందుగానే పూర్తి చేసిన పార్టీ శ్రేణులను ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రజలకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే అనర్థాలను వివరించి చైతన్యవంతం చేశారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన ప్రజాప్రతినిదులు, పార్టీ క్యాడర్‌ను అభినందించారు. 18 నెలలు కావస్తున్నా తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 17 ప్రభుత్వ వైద్యకళాశాలలను నిర్మించి, ప్రభుత్వానికి లక్ష కోట్ల ఆస్తిని ఏర్పాటు చేశారని కొనియాడారు. అలాంటి ప్రభుత్వ కళాశాలల్లో అర్హత ఉన్న వారికి సీట్లు లేకుండా పేద వారిని వైద్య విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటు వారికి అప్పగిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో గూడూరు టౌన్ కన్వీనర్ జులపాల అబేల్, బెస్త మద్దిలేటి, బెస్త రమేష్, అంజి రాయలసేన, కురువ శ్రీరాములు, గొల్ల చెన్నయ్య, సంధ్యపోగు(బెళగల్ )నాగేష్, తిరుమలేష్, జులుపాల బాలరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి 50వేల విరాళం అందించిన భక్తులు



**శిరివెళ్ల :** సిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం గ్రామ పరిది లోని నల్లమల అడవిలో వెలసినటువంటి సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బయనపల్లి గ్రామ వాస్తవ్యులు సూర్పనేని కృష్ణ లచ్చమ్మ దంపతుల కుమారులు సూర్పనేని ఓబులేసు, సూర్పనేని బాల ఓబయ్య వారి ధర్మపత్ని శ్రీదేవి తదితర కుటుంబ సభ్యులు శనివారం సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేచర్ల నాగేంద్ర చేతుల మీదుగా శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి 50 వేలు అందజేసినట్లు తెలియజేశారు, ఈ సందర్భంగా దాతలను దేవస్థానం తరుపున ఈవో సాయి జయ చంద్ర రెడ్డి పట్టు శాలువలు కప్పి సన్మానం చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు ఇచ్చి చిత్రపటాలను జ్ఞాపకంగా అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారం విరాజిల్లుతున్న సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం భక్తుల నుండి విశేష పూజలు అందుకున్నారు. శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది . విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు అన్ని విధాల న్యాయం చేస్తాం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పల్లె వెలుగు నంద్యాల**




ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన బాధితులకు జిల్లా యంత్రాంగం సహకారం అందించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, వెంకటేష్ నాయక్, మురళి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ%-%ఎస్టీ కేసుల విషయంలో బాధితుల పట్ల అధికార యంత్రాంగం తక్షణ స్పందనతో ముందుకు రావాలని సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, మందులు అందకపో తున్నా యన్న సభ్యుల ఆందోళనపై స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం నుంచి 600 రకాల మందులు నిరంతరాయంగా సరఫరా అవుతున్నందున మందుల కొరతను తక్షణమే నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత ప్రభుత్వం ఆమోదం తెలిపిన 125 విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను మార్చ్ 31లోపు పూర్తి స్థాయిలో ప్రారంభించే దిశగా పనులు జరుగుతున్నాయని వివరించారు. గర్భిణీ స్త్రీల డెలివరీల విషయంలో అధిక శాతం సిజేరియన్ చేస్తున్న మూడు ప్రైవేటు ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 54 శాతం వరకు సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పారు.మఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2025 వరకు 343 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదై, 570 మంది బాధితులకు రూ. 7.84 కోట్లు పరిహారం అందించామని చెప్పారు. అలాగే సెప్టెంబరు 2025 నుంచి నవంబరు 2025 వరకు 22 ఎఫ్ఐఆర్లు నమోదై, 69 మంది బాధితులకు రూ. 90.12 లక్షలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. సఫాయి కర్మచారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మహానంది దేవస్థానంలో ఔట్సోర్సింగ్ స్కావెంజర్లకు వేతనాలు ఇవ్వడం లేదన్న సభ్యురాలు చెన్నమ్మ అభ్యర్థనపై కలెక్టర్ స్పందిస్తూతాను స్వయంగా మహానంది దేవస్థానాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సఫాయి కర్మచారులకు బ్లౌజులు, మాస్కులు, సబ్బులు, ఆయిల్, చెప్పులు తదితర అవసరమైన రక్షణ సామగ్రిని అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎఫ్ఐఆర్ నమోదు విషయంపై బాధితులు స్వయంగా ముందుకు రాకపోవడం ఒక కారణమని, పోలీసులకు తెలిసిన కేసులన్నింటినీ క్షేత్రస్థాయిలో విచారణ చేసి న్యాయం జరిగేలా చూసుకుంటామని ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు.

## అట్టహాసంగా గడివేముల మూల పెద్దమ్మ ఆలయం కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల** జిల్లా గడివేముల మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి శ్రీమతి గౌరు చరిత రెడ్డి సమక్షంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్గా దేశం రమణారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. మరియు కమిటీ సభ్యుల చేత కూడా ఆలయ అధికారి సమక్షంలో ప్రమాణస్వీకారం పండగ వాతావరణం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్గా నియమ నియామకం ఒక బాధ్యత లాంటిది, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేసి అమ్మవారి ఆశీస్సు లు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు ఉండాలని ఆమె తెలిపారు. అదేవిధంగా మూల పెద్ద మాలయానికి ఉమ్మడి జిల్లాలోనే కాదు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి ఉగాది పర్వదినమున ముక్కులు చెల్లించుకుంటారు కోరని వారికి కొంగుబంగారంలో వరమిచ్చే మూల పెద్దమ్మ దర్శించుకోవడం ఎంతో మంచిది అన్నారు. అదేవిధంగా గడివేముల మూల పెద్దమ్మ ముఖద్వారము గ్రామం బయట ఒకటి మరియు ఆలయం సమీపంలో ఒకటి ఏర్పాటు కచ్చితంగా ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు గ్రామంలో ట్రాఫిక్ సమస్య చాలా ఇబ్బంది ఉన్నదని ఈ సమస్య తీర్చడానికి దాదాపు రెండు కోట్ల రూపాయలు శాంక్షన్ అయినదని త్వరలోనే భూమి పూజ కార్యక్రమం చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్య నికి అలగనూరు రిజర్వాయిని ఆ పనిలో కూడా 36 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వము నిధులు మంజూరు అయినవి అలగనూరు రిజర్వాయర్ కింద రైతులకు పంటలు పండించుకుంటకు అన్నదాత రెండు పంటలు పండించి సమృద్ధిగా ఉండాలని ఆమె తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ మెంబర్స్ ను శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గడివేముల సహకార సంఘం అధ్యక్షు లు దేశం సత్యనారాయణరెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు సీతారాం రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత,ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి, సుభద్రమ్మ,ఈశ్వర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, ఆలీ భాష, పంట వెంకటరామిరెడ్డి, చంద్రహాస రెడ్డి , ఆలయ కమిటీ మెంబర్స్ గ్రామ మండల కూటమి, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## కర్నూలు కార్పొరేషన్ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

### కార్పొరేషన్ పరిధిలో రూ161లక్షల విలువైన పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి టి.జి.భరత్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు కార్పొరేషన్ పరిధిలో రూ161లక్షల విలువైన పనులకు పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టిన సందర్భంగా కర్నూలు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం సాయంకాలం పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కర్నూలు కార్పొరేషన్ పరిధిలో వెంకటరమణ కాలనీ , ప్రేమనగర్ కాలనీ , దండిగేరి , పెద్ద పడకన , జోరాపురం ప్రాంతాలలో వివిధ అభివృద్ధి పనులకు పూజలు నిర్వహించి 161 లక్షల రూపాయల పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. 18 వ వార్డు జోరాపురం కేసీ కెనాల్ ప్రక్కన గల క్రైస్తవుల సమాధుల స్థలంలో కేటాయించబడిన 18 లక్షల రూపాయల ఖర్చుతో స్మశానము నందు కావలసిన సౌకర్యాలకు ఖర్చు చేయు కార్యక్రమానికి చెందిన శిలాఫలకాన్ని మంత్రి టి.జి.భరత్ ఆవిష్కరించి ప్రారంభించారు. పెద్ద పడకన కమ్యూనిటీ హాల్ వెనుక భాగమున కేటాయించబడిన 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు వేయుటకు పెద్ద పడకన 8 వార్డ్ ప్రాంతం కు చెందిన శిలాఫలకమును వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గీతా మందిరము దగ్గర పూజా కార్యక్రమం నిర్వహించి ఆవిష్కరించారు. దండిగేరి నుండి పెద్ద పడకన ప్రాంతానికి కేటాయించబడిన 22 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు వేయుటకు గాను శిలాఫలకాన్ని మంత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ గీతా మందిరం దగ్గర పూజా కార్యక్రమం నిర్వహించి ఆవిష్కరించారు. 45 వ వార్డు కు చెందిన వెంకటరమణ కాలనీ మరియు ప్రేమ్ నగర్ కాలనీ లలో సిసి రోడ్లు మరియు కాలువలు నిర్మించడానికి కేటాయించబడిన 49 లక్షల రూపాయల ఖర్చు కాగల నిర్మాణాల కు తలపెట్టిన శిలాఫలకాన్ని ప్రేమ్ నగర్ రెండవ పార్కు నందు పూజా కార్యక్రమం నిర్వహించి మంత్రి టి.జి. భరత్ ఆవిష్కరించారు. ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , అడిషనల్ కమిషనర్ సతీష్ రెడ్డి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేష సాయి , డి ఈ మనోహర్ రెడ్డి , కార్పొరేటర్ పరమేష్ యాదవ్, మాణిక్యమ్మ, కార్పొరేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం గోకులపాడులో ఘనంగా 'రైతన్న మీకోసం' కార్యక్రమం



**ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల కరపత్రాల పంపిణీ**

**పాణ్యం నియోజకవర్గ యువనేత గౌరు జనార్దన్ రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :**

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, రాయితీలతో రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి తెలిపారు. కల్లూరు మండలం గోకులపాడు గ్రామంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరు జనార్దన్ రెడ్డి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాతల శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కార్యక్రమం
- ఏపీఎస్పీ జడ్పీ హైస్కూల్‌లో సదస్సు నిర్వహణ
- పాల్గొన్న డీఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:**



కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, ఏపీఎస్పీ (%ూాూా%) బెటాలియన్ ఆవరణలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ బాబు ప్రసాద్ మరియు ట్రాఫిక్ సీఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు మరియు నిబంధనల గురించి వివరించారు. చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవరచుకోవాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఇరుగుపొరుగు వారికి కూడా హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం వంటి జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రాఫిక్ పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు.



**కలసపాడు నవంబర్ 29 ( పల్లె వెలుగు)**

మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138 వ వార్షికోత్సవం సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీడీసీఎల్ ఏఇ వెంకట మహేష్ తెలిపారు. శనివారం ఆయన తన సిబ్బందితో ఎస్పీజీ చర్చిని సందర్శించారు. ట్రాన్స్కో సిబ్బంది చర్చి కమిటీతో పలు అంశాలపై చర్చించారు. విద్యుత్ తీగల్లో అతుకులు లేకుండా చూసుకోవాలన్నారు. చర్చి తిరునాళ్ళు పూర్తయ్యే వరకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు అదనంగా 100 కేవీ విద్యుత్ నియంత్రికను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్, రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్ బత్తుల కిషోర్, పెద్దిటి సైమన్, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్, కారు జె ప్రవీణ్ కుమార్, మానం శ్రీనివాసులు, ట్రాన్స్కో సిబ్బంది ఇండ్ల రవి కుమార్, ఇండ్ల జనార్ధన, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## కాటసాని వెంకట్ రెడ్డి కృష్ణ శారద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నాగార్జున రెడ్డి ఘనంగా సన్మానం జరిగింది. .

ఈరోజు పోరుమామిళ్ల శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు . జరిగింది

**పోరుమామిళ్ల నవంబర్ 29 (పల్లె వెలుగు)**





పోరుమామిళ్లమండలం. తిమ్మారెడ్డి పల్లె పంచాయతీ.తోకలపల్లి గ్రామానికి చెందిన కాటసాని వెంకట్ రెడ్డి . వారు చేస్తున్న సామాజిక సేవ. కార్యక్రమాలను గుర్తించి హైదరాబాదు రవీంద్ర భారతిలో డాక్టర్ రేటు పట్టా ఇచ్చి నందులకు గాను. మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి . ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ. కాటసాని వెంకట్ రెడ్డి . సామాన్య రైతు కుటుంబంలో పుట్టి 21. సంవత్సరాలు ఆర్మీలో పని చేయడం జరిగింది. గత 12. సంవత్సరాలుగా . శ్రీరామ సేవా సమితి నీ .స్థాపించి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ. బీద విద్యార్థిని. విద్యార్థులకు .పుస్తకాలు బ్యాగులు. అట్టలు. పెన్సిల్లు. ఇవ్వడం. దేవాలయ నిర్మాణాలకు సహాయం చేయడం. కరోనా టైంలో మందులు. నిత్యవసర వస్తువులు.కూరగాయలు. పంపిణీ చేయడం. అన్నదాన కార్యక్రమాలు. చేయడం. అలాగే. బెంగళూరులో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయడం.కరోనా టైం లో కూడా నిత్యవసర వస్తువులు పంచిపెట్టడం జరిగింది. తనకున్నంతలో పదిమందికి సహాయం చేయాలన్న తపనతో ఆయన సేవలను గుర్తించి. వెంకట్ రెడ్డి గారిని సన్మానించడం జరిగిందని. ఇటువంటివారు .ప్రజలకు నిస్వార్థంగా పనిచేయడం చాలా అరుదుగా ఉంటారని. ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో. కృష్ణ శారద డిగ్రీ కళాశాల అధ్యాపకులు. మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం..





**కోసిగి, నవంబర్ - 29 (పల్లెవెలుగు):**

మండల పరిధి చిర్తనకల్ గ్రామంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండలం కన్వీనర్ పల్లెపాడు రామిరెడ్డి గ్రామంలో రైతుల సమస్యలు వినడం కాదు, రైతుల వద్దకే ప్రభుత్వం వెళ్లే రోజులు తిరిగి వచ్చాయని కూటమి ప్రభుత్వం ద్వారా తెలిపారు. రైతు ఇంటికి పర్యటించి అన్నదాత లతో నేరుగా మాట్లాడిన మంత్రాలయం ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు శనివారం చిర్తనకల్ గ్రామంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు పట్ల రైతుల్లో కనిపిస్తున్న విశ్వాసాన్ని స్వయంగా గమనించాము. నెల నెల గడిచిన ధాన్యపు బిల్లులో జమ కాలేదు అని రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తోవి రామకృష్ణ, జక్కిన గిరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వక్రాన్ని వెంకటేశ్వర్లు, హెూలగుంద కోసిగయ్య, సాతనూరు కోసిగయ్య, షోరూం వీరేష్, కొరివి అనుమప్ప, పరసాని విష్ణు, చిర్తనకల్ గురు స్వామి,చిన్నారెడ్డి,బుడ్డన్న, మహాదేవ, రాజు మరియు వ్యవసాయ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫైలేరియా వ్యాధినిర్ధారణ కు ఇంటింటికి సర్వే

టి. నరసింహా రెడ్డి,
సబ్ - యూనిట్, ఆఫీసర్,

**బద్వేల్ నవంబర్ 29 (పల్లె వెలుగు)**



ఈ నెల 24.11.2025 తేది, మొదలుకొని, 30.11.2025, వరకు, బద్వేల్, మరియు పోరుమామిళ్ల, సబ్ - యూనిట్, పరిధిలో, ఫైలేరియా, వ్యాధి గ్రస్థు లు ఉన్న గ్రామాలల్లో, నైట్ బ్లడ్, రక్త నమూనాలను సేకరిస్తూ వున్నాము, ఇందులో భాగంగా ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ,బి. కోడూరు పరిధిలో పాయలకుంట గ్రామ సచివాలయం నందు, ఫైలేరియా వ్యాధి గ్రస్థులను గుర్తించే విషయం లో ఇంటింటి సర్వే నిర్వహించి, లార్వాల్ సర్వే, మరియు ఫీవర్ సర్వే చేయించి తదుపరి, ప్రశజలకు, జాతీయ కీటక జనిత వ్యాధుల పట్ల, అవగాహన కార్యక్రమం నిర్వహించి, ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్, అనే ఆడ దోమ వలన కలుగునని, క్యూలెక్స్ దోమలు మురికి కాలువల్లో గుడ్లు పెట్టి పెరుగునని, ఇంటి పరిసరాలు మరియు ఇంటి ముందు డ్రైనేజీ కాలువలు శుభ్రంగా ఉంచుకో వాలని, సబ్ - యూనిట్, ఆఫీసర్, టి. నరసింహా రెడ్డి, ప్రజలకు తెలియచేసారు" ఫ్రైడే డ్రైడే " కార్యక్రమం లో పాల్గొని, ఇంటింటి లార్వాల్ మరియు ఫీవర్ సర్వే, ఆశా కార్యకర్తలు, %ూచీవీ%, ల చేత,టి. నరసింహా రెడ్డి, చేయించడం, జరిగింది. సచివాలయం పరిధిలో దోమలద్వారా వ్యాపించు, జ్వరాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు, మొదలగు వాటిని గురించి, తెలియచేయడం జరిగింది.గ్రామములో, ఆశా కార్యకర్తలు, %ూచీవీ%, లచే, హౌస్ %శీ% హౌస్ లార్వా, ఫీవర్, చేయించి, ప్రజలకు దోమ కాటు ద్వారా, కలుగు జ్వరాలు, మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు, జ్వరం, గురించి ప్రజలకు, గ్రూప్ మీటింగ్ ద్వారా, అవగాహనా కార్యక్రమం నిర్వహించి గ్రామములో ప్రజలచే ర్యాలీ నిర్వహించడం జరిగింది.ముందు జాగ్రత్త చర్యగా,దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలని, జాతీయ కీటక జనిత వ్యాధులపై, అవగాహన కలిగి వుండాలని, టి. నరసింహా రెడ్డి, ప్రజలకు వివరించారు, ప్రతి శుక్రవారం,'ఫ్రైడే డ్రైడే "కా ర్యక్రమాన్ని,సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు కూ డా,అవగాహన కల్పించి, లార్వా లను అదుపు చేసే పద్ధతులను, తెలియ చేయాలని, ప్రజలు కూడా ప్రతి శు క్రవారం, నిల్వ ఉన్న నీటిని ఇంటిలోని అన్ని పాత్రలు, అనగా, ఎయిర్ కూలర్స్, ఫ్రీజ్ లు, డ్రమ్ములు, బానలు, తొట్లు, మొదలగు అన్ని రకాల నీటి నిల్వ లను గుర్తించి, నిల్వ ఉన్న నీటిని పార బోసి, పాత్రలు అన్ని శుభ్రం చేసి నీటిని నింపుకోవాలని, నీటిని నింపుకున్న వాటిపై, మూతలు అమర్చాలని,దోమలనియంత్రణ, ప్రజలందరి భాగస్వామ్యం తోనే అదుపు చేయగలమని, ప్రజలకు సిబ్బందికి తెలియచేయడం జరిగింది,. సబ్ - యూనిట్, ఆఫీసర్, ప్రజలకు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, మొదలగు, దోమలు, వాటి రకాలు, యే, దోమ యే,టైం లో కుట్టేది, యే దోమ కుట్టితే, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, రకాల జ్వరాలు వచ్చేది, ప్రజలకు, విశ దీకరించడం జరిగింది. ఆశా కార్యకర్తలకు, %ూచీవీ%'%o, వీూనూ, (వీ) మీూవూ%, లకు ప్రతి నిత్యం గ్రామాలపై పర్యటన చేసి, ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎవ్వరికి ప్రజలకు, వైద్య పరంగా ఇబ్బంది , ఆలస్యం చేయకుండా, %ూఎజ%, కి పంపాలని, ఈ సీజన్లో, ఆరోగ్య సిబ్బంది అందరూ కూడా అప్రమత్తం గా ఉండి, ప్రజలకు సేవాలాందించాలని తెలియచేసారు, ఈ కార్యక్రమంలో, హెల్త్ సూపర్ వైసర్, వి. జాన్ విలియం, %ూచీవీ%, చైతన్య కుమారి, %మీూవూ%, ప్రియదర్శిని, ఆశా రమాదేవి, పాయలకుంట గ్రామ సర్పంచ్, నరసింహులు,,గ్రామ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు పట్టణంలో ప్రైవేట్ హాస్టల్స్ ను తనిఖీ చేయాలి....



**మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో గారు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్ ను తనిఖీ చేసి రద్దు చేయాలి...**

ప్రొద్దుటూరు నవంబర్ 29 పల్లె వెలుగు

రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్

ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోళ్ల జగన్ డిమాండ్...

స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్ గణేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోళ్ల జగన్ మాట్లాడుతూ పొద్దుటూరు పట్టణంలోని యోగి వేమన ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఇలా రకరకాల కళాశాలలో చుట్టుపక్కల జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ విద్యను అభ్యసిస్తూ ప్రొద్దుటూరు పట్టణంలోని రకరకాల ప్రైవేట్ హాస్టల్స్ నందు ఉంటూ విద్యార్థులు జీవనం సాగిస్తున్నారు ఇదే సాకుగా ప్రైవేట్ హాస్టల్స్ విద్యార్థుల దగ్గర వేలాది రూపాయలు వసూలు చేస్తూ వారికి మంచి ఫుడ్ పెట్టకుండా మెనూ పాటించకుండా సరైన వసతులు కల్పించకుండ నాసరికమైన ఫుడ్ ఏర్పాటు చేస్తూ ధనార్జన ధ్యేయంగా చేసుకొని లక్షల రూపాయలు దండుకుంటున్నారని వారు విమర్శించారు, మరి కొన్ని ప్రైవేట్ హాస్టల్స్ ఎటువంటి పర్మిషన్లు లేకుండా హాస్టల్స్ ఉండాల్సిన నిబంధనలు పాటించకుండా విచ్చలి విడిగా ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు దండుకుంటున్నారని వారు విమర్శించారు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్ ను తక్షణమే మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో గారు ఫుడ్ ఇన్స్పెక్టర్ విజిట్ చేసి అక్కడి సమస్యలను గుర్తించి నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రైవేట్ హాస్టల్స్ ను మూసివేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.....

## శ్రీశైలంలో యువకుడిపై ఎలుగుబంట్ల దాడి



పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైలం హటకేశ్వరం గిరిజన గూడెంకు చెందిన కుడుముల చిన్నదేవయ్య అనే యువకుడుపై ఎలుగుబంటి శనివారం దాడి చేసి గాయపరిచింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. గూడెం సమీపంలోని అటవీ ప్రాంతంలోకి కట్టెలు తెచ్చుకునేందుకు వెళ్లగా ఎలుగుబంటి దాడిచేసి తొడను గాయపరిచిందన్నారు. గట్టిగా అరుస్తూ పారిపోతుండగా మరో 2 ఎలుగుబంట్లు దాడి చేసేందుకు ప్రయత్నించాయన్నారు. బాధితుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా

గడివేముల లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ లు సుబ్బరామిరెడ్డి మరియు రాజేంద్రప్రసాద్ లు సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వము ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించాలని తెలిపినట్లు మనందరికీ తెలిసిన విషయమే, అందుకు అనుగుణంగా మండల స్థాయిలో, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ మరియు మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన ఉపాధ్యాయులకు డిసెంబర్13వ తేదీన డివిజన్ స్థాయికి పంపనున్నట్లు వారు తెలిపారు.

గడివేముల మండలం నుండి పురుష ఉపాధ్యాయుల క్రికెట్ కు సంబంధించి ఒక టీం ను, మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ కు సంబంధించి ఒక టీం ను ఈ పోటీల ద్వారా డివిజన్ స్థాయికి ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మండల ఎస్ జీ ఎఫ్ కోఆర్డినేటర్ భుజంగారావు, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ బ్రాండ్ అగరు బత్తిలను ప్రజలు వాడరాదు.

**మేపర్ ఫ్లూత్రిన్ అనే ప్రాణాంతకమైన పురుగుమందు అవశేషాలు ఉన్నట్లు ల్యాబ్ ద్వారా నిర్ధారణ. ముద్దనూరు మండలంలోని పలు సూపర్ మార్కెట్స్ మరియు ఏజెన్సీ లను ఆకస్మిక తనిఖీ చేసిన నాణ్యత ప్రమాణాల అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**

ముద్దనూరు నవంబర్ 29 పల్లె వెలుగు



ముద్దనూరు పట్టణంలో ఉన్న పలు సూపర్ మార్కెట్లలో మరియు ఏజెన్సీల ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి మరియు నాణ్యత ప్రమాణాల అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా ఆయా దుకాణాలలో ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ అగరు బత్తులు అమ్మకాలు మరియు వాటి నిల్వలు గురించి తనిఖీలు నిర్వహించడం జరిగింది ఆశిష్ కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తులు లేనట్లుగా నిర్ధారుచుకున్నారు.

ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఆషికాష్ కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తుల లో ప్రాణాంతకమైన మేపర్ ఫ్లూత్రిన్ అనే పురుగు ముందు అవశేషాలు ఉన్నట్లుగా ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయిందని కావున ప్రజలు దోమల నివారణకు గాను ఈ కంపెనీకి సంబంధించిన అగరు బత్తులను (లావెండర్ ఆహ్లాదకరమైన ధూపం కర్రలు) వాడరాదని తద్వారా శ్వాస కోస వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చివరిగా ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని కావున పట్టణంలో ఉన్న ప్రజలు దీని బారిన పడకూడదని ఆయన ప్రజలను ఉద్దేశించి తెలిపారు .

అదేవిధంగా సూపర్ మార్కెట్ దుకాణదారులను ఏజెన్సీ ల నిర్వాహకులు ఇటువంటి అగరు బత్తులను అమ్మరాదని అమ్మినట్లయితే క్రిమి సంహారక చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని సూపర్ మార్కెట్ దుకాణదారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిబ్బంది సందీప్,రామ సుధ పాల్గొన్నారు

# శ్రీమద్ భగవద్గీత గంటస్థతాత్పర్య సహిత పోటీలు






నంద్యాల . నవంబరు 29 . (పల్లె వెలుగు ):

నంద్యాలలోని శ్రీ రామచంద్ర మిషన్ ఆశ్రమం నందు శ్రీమద్ భగవద్గీత గంటస్థ తాత్పర్య సహిత పోటీలు నిర్వహించబడ్డాయి.నంద్యాల జిల్లాలోని పలు స్కూలు సుమారు 320 మంది పిల్లలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా దివి హైగ్రీవాచార్యులు రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ గీతా లక్ష్మీ డాక్టర్ రమణ మూర్తి , దత్తన్న మరియు వి రమేష్ వ్యవహరించారు.విజేతలకు

విజేతలకు బహుమతులు అందజేశారు .నంద్యాల జిల్లా శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సుజల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు

జూనియర్ విభాగంగా 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు సీనియర్ విభాగంగా పోటీలు జరిగాయి.ప్రోత్సాహక బహుమతులు 20 మంది విద్యార్థులకు హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ వారి గీతోపదేశం వర్క్ బుక్ ను బహుమతిగా ఇచ్చారు.అందరి పిల్లలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్మరియు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సెంటర్ కోఆర్డినేటర్ రాణి మరియు ఫైనాన్స్ కమిటీ మరియు వాలంటీర్ల సహకారంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది మధ్యాహ్న భోజనాలందరూ ఆస్వాదించడం కూడా జరిగింది.తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బండోనిపల్లి, కేస్లీ తండా సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం.

వెల్దండ నవంబర్ 29 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండలంలోని బండోని పల్లి , కేస్లీ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ నామినేషన్ల చివరి రోజు వరకు సర్పంచ్ వార్డు సభ్యుల పదవులకు అధికార కాంగ్రెస్ అభ్యర్థులు ఒక్కొక్కరు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు భావిస్తున్నారు. బండోనిపల్లి జనరల్ మహిళకు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎనుముల శేఖర్ రెడ్డి భార్య సంగీత వార్డు సభ్యులు కిషన్ శారద రాములు వెంకట్రెడ్డి నాగమ్మ అల్వాల్ యాదవ్ విజయలక్ష్మి రాణి ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా కేస్లీ తండాలో రెండోసారి సర్పంచ్ వార్డు సభ్యులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి మెగావత్ శ్రీను వాసులు నాయక్, వార్డులకు అమర్ సింగ్, లక్ష్మి బిచ్చాని వీళ్ళ శాంతి ఉమా శ్వేత ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలకు రెండు ఏకగ్రీవం కాగా మిగతా 30 గ్రామపంచాయతీలో నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# బొల్లంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పుట్ట రాజేష్ నామినేషన్.

వెల్దండ నవంబర్ 29 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి తనయుడు పుట్ట రాజేష్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఆర్వో ప్రవీణ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ నామినేషన్ ప్రక్రియ లో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పకాడి జగదీశ్వర్, కానుగుల వెంకటేష్, మండల ఉపసర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు రాజు నాయక్, సీనియర్ నాయకులు సత్తూరి బాలస్వామి గౌడ్, పకాడి శశి కుమార్, మాజీ డీలర్ పకాడి రామస్వామి, పోలే అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అపర్ణ తిరుమలరావు, సత్తూరి భాను ప్రకాష్, రఘు తదితరులు పాల్గొన్నారు.



## బొల్లంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా ప్రసాద్ గౌడ్ నామినేషన్.

వెల్దండ నవంబర్ 29 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామం పంచాయతీ సర్పంచ్ గా సత్తూరి ప్రసాద్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆర్వో ప్రవీణ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. నామినేషన్ ప్రక్రియను పాల్గొని ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనిలా సంజీవ్ యాదవ్, బొల్లంపల్లి మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు పకాడి. రామాంజనేయులు, కొర్ర శివ నాయక్, కానుగుల రమేష్, అంకమోనికుంట కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎనుముల శేఖర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకుడు పోలేమోని శేఖర్,చొప్పరి రామకృష్ణ, చొప్పరి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం.

**వెల్దండ నవంబర్ 29, పల్లె వెలుగు దినపత్రిక:**

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పని చేస్తుందని శనివారం మండల కేంద్రంలో హైదరాబాద్ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి స్పష్టం చేశారు. మండల కేంద్రంలో విద్యుత్ ప్రజాపాట కార్యక్రమం లో భాగంగా పలు విద్యుత్ నియంత్రికలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తా మని, ముఖ్యంగా గ్రామాలలో లో ఓల్టేజ్ సమస్యను అధిగమించి ఓవర్ లోడ్ పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

**- ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్**

**- 2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ**

**- ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు**

**- పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది.మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.





# డప్పు కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**- ఏపీడీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు**

**- ఎమ్మిగనూరులో ప్రారంభమైన ఏపీడీకేఎస్ కర్నూలు జిల్లా 5వ మహాసభలు**

**- డప్పుల మోతతో దద్దరిల్లిన ఎమ్మిగనూరు పట్టణం**

**- డప్పు కళాకారులకు గుర్తింపు కార్డు మంజూరు ,పెన్షన్ నమోదు**

**- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం**



**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు నవంబర్ 29**

డప్పు కళాకారుల సమస్య పరిష్కారం కై డప్పు కళాకారులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో డప్పు కళాకారుల సంఘం కర్నూలు జిల్లా 5వ మహాసభలు ఏపీ డీకే ఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి అధ్యక్షతన ఎమ్మిగనూరు శివ సర్కిల్ నుండి సోమప్ప సర్కిల్ మీదుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు జరదొడ్డి మద్దిలేటి జెండా ఆవిష్కరణ గావించారు.అనంతరం తెరు బజారులోని పద్మశాలి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మన్న ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీ డీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, జిల్లా కార్యదర్శి కరుణాకర్, సిఐటియు జిల్లా నాయకులు గోవిందు,కెవిపిఎస్ రాష్ట్ర నాయకురాలు విజయమ్మ, చర్మకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఆంథోనీ లు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే డప్పు నేడు వివక్షకు గురి అవుతుందని, నేటికీ అంటరానితనం వంటి వాటిపై సాధ్యమైన మేరకు రూపుమాపటం కోసం, అంతరాలు తొలగించడం కోసం కృషి చేస్తున్నామన్నారు. కూచిపూడి, భరతనాట్యం, కథాకళి,పాటకు, ఆటకు గుర్తింపునిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డప్పుకు ఎందుకు గుర్తింపునివ్వడం లేదని మండిపడ్డారు. డప్పులు వాయించేది దళితులు కాబట్టే అంటరానివారిగా వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేర్చుకున్న కళలకు రూ.7 వేలు పెన్షన్ ఇస్తుండగా, ప్రాచీన కళ డప్పును నమ్ముకున్న కళాకారులకు రూ. 4 వేలే ఇస్తారా..? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. డప్పు కళాకారుల వయోపరిమితిని 45కు తగ్గించి పెన్షన్ రూ. 7 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నార కాలం గడిచిపోయినా ఇప్పటివరకు డప్పు కళాకారుల పెన్షన్



జాబితాను ఆన్లైన్ లో ఉంచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తింపు కార్డులివ్వడంతో పాటు బస్సు, రైలు ప్రయాణల్లో రాయితీ ఇవ్వాలన్నారు. ఉండడానికి ఇల్లు, వ్యవసాయానికి రెండెకరాల భూమిని మంజూరు చేయాలన్నారు. డప్పు కళ అంతరించపోకుండా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమాజంలో నేటికీ చిన్న చూపుగా చూపబడుతున్నట్టు డప్పు కళాకారుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పై రాబోయే రోజుల్లో మరింత ఆందోళన పోరాటాలు నిర్వహించాలని,డప్పు కళాకారులు ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలరని పిలుపునిచ్చారు. ఈ జిల్లా మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులు మంత్రాలయం అంజి, సహాయ కార్యదర్శి ఆదోని రామంజి, ఉపాధ్యక్షులు కోడుమూరు సుధాకర్, కాటికాపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మదన గోపాల్,రాజా రమేష్,నాయకులు మెకానిక్ రాజు, గుడికల్ ఆనంద్,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ మండలాల్లోని వివిధ గ్రామాల డప్పు కళాకారులు పాల్గొన్నారు.







# అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు

**నందవరం పల్లె వెలుగు నవంబర్ 29**

నందవరం మండల పరిధిలోని స్థానిక పెద్దకొత్తలి గ్రామంలో మరియు పెద్దకొత్తలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం మరింత దూకుడు పెంచింది సీనియర్ నాయకులు మండల టిడిపి కన్వీనర్ కాసి%శీ%వాలి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 'రైతన్నా.. మీ కోసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల ఇళ్లకు నేరుగా వెళ్లి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు 'పంచసూత్రాల' అమలు ద్వారా కలిగే లాభాలను వివరించనున్నారు. రైతులతోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ విధానాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు
గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయం, అనుబంధ శాఖలు, మార్కెటింగ్ అధికారులు, సిబ్బందితో కలిపి సుమారు 10 వేల మందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచసూత్రాలు %-% నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు %-% అమలుపై లోతైన చర్చ జరిగింది. రైతు సేవా కేంద్రాల సిబ్బంది ముందుండి ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేయాలని సీఎం ఆదేశించారు.
సీఎం మాట్లాడుతూ గత 17 నెలలుగా రైతులు, వ్యవసాయాన్ని ముందుకు తీసుకొచ్చాం. 'అన్నదాతా సుఖీభవ - పీఎం కిసాన్' కింద 46.50 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున జమ చేశాం. బిందు సేద్యం, పొలం పిలుస్తోంది కార్యక్రమాలతోపాటు ఇప్పుడు పంచసూత్రాలతో రైతులకు మరింత మేలు చేకూరుస్తున్నాం. పాడి, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం, ఆక్వా, ఉద్యానవన, సెరికల్చర్ రంగాల రైతులకు కూడా ఈ అవగాహన అందాలి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి, భూసార రక్షణతోపాటు ఆరోగ్యాన్ని కాపాడాలి. రైతు బజార్లలో ప్రకృతి ఉత్పత్తులకు ప్రత్యేక స్థానం కల్పించాలి" అని పేర్కొన్నారు.
పురుగుమందుల అధిక వినియోగం నష్టాలు, సేంద్రీయ విధానం ద్వారా విదేశీ మార్కెట్లలో డిమాండ్, భూసార పరీక్షలు, సమర్థ నీటి నిర్వహణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి అంశాలను రైతులకు ఇంటింటా వివరించాలని సీఎం ఆదేశించారు. డిసెంబరు 3న రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు నిర్వహించి, రైతుల సమస్యలు నేరుగా తెలుసుకునేలా ప్రణాళిక రూపొందించారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. మండల క్లస్టర్ ఇంచార్జి వన్ వీరేష్ పేట సర్పంచ్ ఉదయ్ కుమార్ గౌడ్. టిడిపి సీనియర్ నాయకుడు సామెల్ మరియు గ్రామ టిడిపి నాయకులు సూరి ఆదిశేషులు సోమన్న మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు

# 42 శాతం బిసి రిజర్వేషన్లు పార్టీల నిబద్ధతకు పరీక్ష

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ధి పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్ధతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్ధం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహాని కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్ధిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి



ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ధ జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పుడు రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకులను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను లిఖించినవారు అవుతారు.

## అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా అబద్దాల ప్రచారం

### భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు -గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

న్యూఢిల్లీ,నవంబర్29(ఆర్ఎన్ఎ): తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్- పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ÷సైల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్



చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. అయితే పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణెళి కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నా యాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందంతో చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది. పాక్ చర్చలో పాల్గొనాల్సి వస్తే బేలతనం బయటపడుతుందనే ఇలా చేసి ఉంటుందని అనుకుంటున్నారు.

## శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు సెలవు

### ఫిబ్రవరి వరకు ముహూర్తాలు లేవంటున్న పండితులు

తిరుమల,నవంబర్29(ఆర్ఎన్ఎ): గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శుక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి



ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘగా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి. ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు దాదాపు మూడు నెలల పాటు శుభకార్యాలకు మంచిరోజులు లేవని తిరుమల పండితులు చెబుతున్నారు. శుక్రమౌఢ్యం వల్ల ఒక్క శుభముహూర్తం కూడా లేదని అన్నారు. శుభకార్యాలతో పాటు గృహ ప్రవేశాలు, విగ్రహ ప్రతిష్ఠాపనలూ వంటివీ నిర్వహించడానికి అవకాశం లేదని సూచించారు. దీంతో దీనికి సంబంధించిన వ్యాపారాలపైనా ప్రభావం పడనుంది.

## సిపిఎం కార్యకర్త హత్యలో కీలక పరిణామం

### నిందితుడిని పట్టుకునే క్రమంలో పోలీసుల కాల్పులు

### నిందితుడితో పాటు హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

### గంజాయి మాఫియా నడపుతున్న మహిళే సూత్రధారిగా గుర్తింపు

నెల్లూరు,నవంబర్29(ఆర్ఎన్ఎ): నెల్లూరులో సంచలనం రేపిన పెంచలయ్య హత్య కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్యకేసు నిందితులని పట్టుకునే క్రమంలో నెల్లూరు రూరల్ పోలీసులు కాల్పులు జరపగా ఈ ఘటనలో నిందితుడితో పాటు, హెడ్ కానిస్టేబుల్‌కి కూడా



తీవ్రగాయాలయ్యాయి. దీంతో వీరిని వెంటనే జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. నెల్లూరు హౌసింగ్ బోర్డు కాలనీలో పెంచలయ్య అనే వ్యక్తి హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముసుగులు ధరించిన దాదాపు తొమ్మిది మంది.. పెంచలయ్య స్కూటీపై వెళ్తుండగా వెంబడించి దారుణంగా హత్య చేశారు. మృతుడు సీపీఎం ఆర్డీటీ కాలనీ శాఖ సభ్యుడు, ప్రజానాట్య మండలి కళాకారుడు. అయితే, ఈ హత్య చేయించింది ఒక మహిళగా తెలుస్తోంది. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో గంజాయి మాఫియాని నడుపుతున్న అరవ కామాక్షమ్మ అనే మహిళ ఈ హత్యకు ప్రధాన సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. కామాక్షమ్మ తొమ్మిది సభ్యుల గంజాయి గ్యాంగ్ తో ఒప్పందం కుదుర్చుకుని పెంచలయ్య హత్యకి పురమాయించినట్టు తెలుస్తోంది. నెల్లూరు నగరంలో రెచ్చిపోతున్న గంజాయి గ్యాంగుల అరాచకాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. పెంచలయ్య హత్య విషయం తెలిసిన వెంటనే సీపీఎం నేతలు, కార్యకర్తలు భారీగా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని నినాదాలు చేశారు.

## తిరుమల కల్తీనెయ్యి కేసు

### మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు



తిరుమల,నవంబర్29(ఆర్ఎన్ఎ): తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

## 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

### ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది



పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు.



# ఏపీలోని ఆ ఊరిలో వింత ఆచారం..

**మూడేళ్లకోసారి దంపతులకు మళ్లీ పెళ్లి!**
**కనిగిరి మండలం కొత్తపాలెంలో తరతరాల సంప్రదాయం**
**ఈ ఏడాది 40 జంటలు మళ్లీ వివాహం చేసుకున్న వైనం**
**నాగార్పమ్మ అమ్మవారి కొలుపుల్లో భాగంగా వేడుక**

ప్రకాశం జిల్లా కనిగిరి మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఓ వినూత్న సంప్రదాయం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ దామిరెడ్డి వంశస్థులు ప్రతి మూడేళ్లకు ఒకసారి తమ భార్యలను మళ్లీ పెళ్లి చేసుకుంటారు. ఈ ఏడాది జరిగిన వేడుకలో ఏకంగా 40 జంటలు వేదమంత్రాల సాక్షిగా మరోసారి ఒక్కటయ్యాయి.
గ్రామంలోని నాగార్పమ్మ అమ్మవారి ఆలయంలో జరిగే కొలుపుల సందర్భంగా ఈ ఆచారాన్ని పాటిస్తారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సంప్రదాయంలో భాగంగా, కొలుపుల రెండో రోజు 'పట్నం కొలుపులు' నిర్వహిస్తారు. ఈ సమయంలోనే భార్యాభర్తలు సంప్రదాయబద్ధంగా మళ్లీ వివాహ బంధంతో ఒక్కటవుతారు.
నేటి ఆధునిక కాలంలో వివాహ బంధాలు బలహీనపడుతున్నాయని, చిన్నచిన్న కారణాలకే దంపతులు విడిపోతున్నారని ఆవేదన వ్యక్తమవుతున్న తరుణంలో, కొత్తపాలెం గ్రామస్థులు పాటిస్తున్న ఈ ఆచారం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇదేదో మొక్కుబడిగా కాకుండా, శాస్త్రోక్తంగా పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ వివాహ వేడుకను ఘనంగా జరుపుకోవడం విశేషం. ఈ ఆచారం ద్వారా దాంపత్య బంధం మరింత బలపడుతుందని, ఆలుమగల మధ్య అనురాగం పెరుగుతుందని గ్రామస్థులు బలంగా విశ్వసిస్తున్నారు.

# లిక్కర్ కేసులో అరుదైన పరిణామం.. చెవిరెడ్డి పిటిషన్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వాసుదేవ రెడ్డి (ఏ2), సత్యప్రసాద్ (ఏ3) దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై నిన్న ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సహ నిందితుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌పై న్యాయస్థానం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.
కేసులో ఫిర్యాదుదారులు ఇంప్లీడ్ కావడం చూశామని, కానీ ఒక సహ నిందితుడు మరో నిందితుడి బెయిల్ పిటిషన్‌లో ఇంప్లీడ్ కావడం చాలా అరుదైన విషయమని, ఇది కొత్తగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో చెవిరెడ్డికి ఇంప్లీడ్ పిటిషన్ వేసేందుకు న్యాయపరమైన హక్కు ఉందో లేదో పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. బెయిల్ కోరుతున్న నిందితులు అప్రూవర్లుగా మారతామని తమ పిటిషన్‌లో పేర్కొన్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ అంశం తమ క్లయింట్‌కు ప్రత్యక్షంగా సంబంధం ఉన్నందునే ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాల్సి వచ్చిందని వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, చెవిరెడ్డి పిటిషన్‌పై లోతైన పరిశీలన అవసరమని అభిప్రాయపడింది. తదుపరి విచారణను వచ్చే నెల 2వ తేదీకి వాయిదా వేసింది.

# పవన్ కళ్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు.. ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు

**తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కళ్యాణ్**
**70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**
**దమ్మంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్**
**పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్**






తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కళ్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కళ్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కళ్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు.
పవన్ కళ్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు.
పవన్ కళ్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కళ్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది

**– ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**
**– పిన్నెల్లి సోదరులు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులని ఆరోపణ**
**– అధికారాన్ని అడ్డు పెట్టుకుని కన్నూమిన్నూ కానకుండా పెట్రేగిపోయిన అరాచక శక్తి అని ఆగ్రహం**
**–మాచర్లను రావణకాష్ఠంలా మార్చేసి, ప్రజలపై దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని విమర్శ**



పిన్నెల్లి సోదరులపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. బడుగు, బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరులని ఆరోపించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కళ్లు నెత్తికెక్కేలా పేట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబమని విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి, తాలిబన్ల వలె ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని తీవ్రంగా విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంగా, అరాచకాలకు అడ్డాగా మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సహజ వనరులన్నింటినీ దోచుకున్నారని, మాఫియాను నడిపించారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా నిర్మూలించాలన్నట్టుగా బరితెగించారని మండిపడ్డారు. ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణ హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో గత ఐదేళ్లలో పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైందని, అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేశారని, సీఐపైనే హత్యాయత్నం చేసి బరితెగించారని అన్నారు. ఐదేళ్ల పాటు మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాలను తమ వ్యక్తిగత జాగీరుగా మార్చుకుని, బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూపరాక్షసులు ఈ రోజు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. వంద గొడ్లు తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లికి అతికినట్లుగా సరిపోతుందని ఆయన అన్నారు. "చేసిన పాపాలు ఊరికే పోతాయా. సుప్రీంకోర్టు నిన్న పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. ఇక వీళ్లకు జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గరలోనే ఉంది" అని బ్రహ్మానందరెడ్డి అన్నారు.





# మిల్కీ బ్యూటీ.. మెరుపులు

## సరికొత్త డిజైన్‌లో హొయలు

లగ్జరీ ఎథ్నిక్ లేబుల్ కల్కీ కోసం తమన్నా భాటియా స్పెషల్ షూట్ ఇంటర్నెట్ ని ఒక రేంజులో ఊపేస్తోంది. తాజాగా తమన్నా భాటియా అందమైన డిజైనర్ దుస్తులలో రాణిని తలపించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తమన్నా భిన్నమైన రంగులలో ఉన్న డిజైనర్ దుస్తులను ఎంపిక చేసుకుంది. వీటిలో బ్లాక్ అండ్ బ్లాక్ క్రిస్టలైన్ డిజైన్ తో రూపొందించిన భారీ డ్రస్ లో తమన్నా చాలా ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కలెక్షన్స్ నిజంగా పార్టీ వేర్ కాదు.. డిజైన్ కూడా సరికొత్తగా ఉంది.. మోడ్రన్ డ్రస్ లో తమన్నా మరింత అందంగా కనిపిస్తున్నది.. ఓవరాల్ గా తమన్నా లుక్ వీక్షించాక, దివి నుంచి దిగి వచ్చిన మిల్కీ దేవత అంటూ ఒక అభిమాని కితాబిచ్చాడు. తమన్నా ఈ కొత్త గెటప్ లలో ఎంతో అందంగా ఉందని ఒక అభిమాని వ్యాఖ్యానించారు. లెక్కలేనన్ని లవ్- హార్ట్ ఈమోజీలను అభిమానులు షేర్ చేసారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే, అటు ఉత్తరాది సహా దక్షిణాది సినిమాలతో కెరీర్ రన్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలతో మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా బిజీ బిజీగా ఉంది. అజయ్ దేవగన్ సరసన రేంజర్ అనే చిత్రంలో నటిస్తోంది. రోమియో, వివాన్ అనే చిత్రాలతోను బిజీగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ డ్రామాలోను తమన్నా నటిస్తోంది.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ

# శోభిత.. రీ ఎంట్రీ!

- వరుస ప్రాజెక్టులతో దూకుడు
- గ్లామర్ పాత్రలకూ సై అంటున్న భామ

టాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేయకున్నా శోభితా ధూళిపాళ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. ఎందుకంటే శోభిత అక్కినేని వారి ఇంటి కోడలు అనే విషయం తెల్సిందే. నాగ చైతన్యను వివాహం చేసుకున్న తర్వాత, చేసుకోక ముందు కూడా శోభితా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. బాలీవుడ్‌లో ఈమెకు మంచి ఆఫర్లు లభించాయి, తద్వారా ఇప్పటికే బాలీవుడ్‌లో గుర్తింపు ఉన్న హీరోయిన్స్ జాబితాలో చేరింది. అంతే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈమె సినిమాలు చేసిన కారణంగా అన్ని చోట్ల మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. తెలుగు అమ్మాయి అయినప్పటికీ ఇతర భాషల్లో ఎక్కువగా శోభితా కనిపించడం తెలుగు వారికి గర్వించదగ్గ విషయం అనడంలో సందేహం లేదు. నాగ చైతన్యతో వివాహం తర్వాత కూడా శోభిత వరుస ప్రాజెక్టులు కమిట్ అవుతూనే ఉంది. ప్రస్తుతానికి ఒక హిందీ సినిమా, ఒక వెబ్ సిరీస్ లో ఈమె నటిస్తున్నట్లు సమాచారం అందుతోంది.

ఇక రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో శోభిత తన అందమైన ఫోటోలు, ఫ్యామిలీ ఫోటోలు, సినిమాలకు సంబంధించిన విషయాలను షేర్ చేసుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో శోభిత ఫోటోలు వైరల్ బ్లాక్ టాప్‌తో పాటు, బ్లూ జీన్స్ ధరించిన శోభిత అల్ట్రా స్టైలిష్‌గా కనిపిస్తోంది. అందాల ఆరబోత చేసినప్పటి కంటే ఇప్పుడు మరింత అందంగా ఈమె కనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడి ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మతి పోగొడుతున్న ఈ ఫోటోలు ఆమె అందం గురించి మరోసారి చర్చ జరిగేలా చేశాయి.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ

# గ్లామర్.. అన్‌లిమిటెడ్

## దిశాపటాని అందాల విందు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన లోఫర్ చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది దిశా పటానీ. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడి చిత్రంలో ప్రభాస్ సరసన కనిపించింది. తమిళంలో సూర్య సరసన కంగువ అనే భారీ చిత్రంలోను నటించింది. అయితే దిశా పటానీ కెరీర్ సౌత్ లో ఆశించిన రేంజుకు చేరుకోలేదు. దానికి కారణం నటిగా తనను తాను నిరూపించుకునేందుకు స్కోప్ లేని పాత్రలే ఇక్కడ దక్కాయి. దిశాకు ఉన్న గ్లామర్ డాళ్ ఇమేజ్ చాలా అడ్డంకులను సృష్టించింది. అయితే అవకాశాల పరంగా దిశా కెరీర్ కి వచ్చిన సమస్య లేదు. అలాగే దిశాకు సోషల్ మీడియా ఫాలోయింగ్ క్రేజ్ అంతకంతకు పెరుగుతోందే కానీ తరగడం లేదు. దీనికి కారణం దిశా నిరంతర ఫోటోషూట్లు, వీడియో షూట్లతో అన్ లిమిటెడ్ ట్రీట్ ఇవ్వడానికి వెనకాడదు. తాజాగా మరోసారి దిశా అలాంటి ఒక ఫోటోషూట్ తో యూత్ లో గుబులు పెంచుతోంది. దిశా ఈ లేటెస్ట్ ఫోటోషూట్ లో లోదుస్తులు ని ధరించింది. ఈ అందమైన డిజైనర్ డ్రెస్ లో దిశా ఇన్నర్ అందాల ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. ఇది ఇన్నర్ కట్ డిజైనర్ లుక్. దిశా కోసం పర్ఫెక్ట్ గా రూపొందించిన ఒక మోడ్రన్ అప్పీల్ ఉన్న కోట్ అనడంలో సందేహం లేదు. దిశా టోన్డ్ అందాలను వందశాతం ఎలివేట్ చేయడానికి ఈ డిజైనర్ లుక్ పర్ఫెక్ట్ గా యాప్ట్ అయిందని చెప్పాలి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు పెంచుతోంది.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ





# రుక్కుకి.. ఫుల్ క్రేజ్!

- మూడు పాన్ ఇండియా సినిమాల్లో చాన్స్
- సౌత్‌లో కనకావతి జోరు

ఇటీవలి కాలంలో రష్మిక మందన్న, కియరా అద్వాణీ, శ్రీలీల లాంటి పాపులర్ పేర్లు మాత్రమే వింటున్నాం. అలాంటి సమయంలో రేస్ లోకి దూసుకొచ్చింది రుక్మిణి వసంత్. ఈ బ్యూటీ కాంతార 2లో రాకుమారి పాత్రలో అద్భుత అభినయంతో ఆకట్టుకుంది. కాంతార 2 బాక్సాఫీస్ వద్ద దాదాపు 800కోట్లు వసూలు చేసింది. ఈ సినిమాతో పాటు, యష్‌తో టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్, జూనియర్ ఎన్టీఆర్ తో నీల్ ప్రాజెక్టులోను నటిస్తోంది. రుక్మిణి కెరీర్ ఇటీవల కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని, ఇద్దరు బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్లతో సినిమాలు తన రేంజును అమాంతం పెంచేస్తాయని కూడా అంచనా వేస్తున్నారు. రెండు క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో చేరతాయని కూడా ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో పాటు మరో పెద్ద స్టార్ తో పాన్ ఇండియన్ సినిమాకి రుక్మిణి సంతకం చేయబోతోందన్న గుసగుస కూడా వినిపిస్తోంది.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ




# అందాలతో.. తీన్‌మోర్!

- దేవదాసు రీమేక్‌లో కృతి సోయగాలు

పవన్ కల్యాణ్ సరసన తీన్ మార్ చిత్రంలో నటించింది కృతి కర్బంద. ఆ తర్వాత సుమంత్ బోణి`లో నటించింది. ఈ రెండు అవకాశాలు తనకు ఏ విధంగాను కలిసి రాలేదు. అవి రెండూ ఫ్లాపులుగా మిగలడంతో ఆ తర్వాత బాలీవుడ్ లో కెరీర్ కోసం ప్రయత్నించింది. కానీ అక్కడ కూడా అంతంత మాత్రమే. అక్షయ్ హౌస్ ఫుల్ 4 లాంటి క్రేజీ మూవీలో నటించింది. ప్రస్తుతం `రిస్కీ రోమియో అనే చిత్రంలో నటిస్తోంది. ఇక ఇటీవల గ్లోబల్ స్పా కవర్ స్టార్ గా మారింది. దానికి సంబంధించిన ఫోటోషూట్ కూడా రివీలైంది. ఇప్పుడు అడపాదడపా తన కొత్త లుక్ కి సంబంధించిన ఫొటోగ్రాఫ్స్ ని కృతి ఇన్ స్టాలో షేర్ చేస్తుంటే అవన్నీ వైరల్‌గా మారతున్నాయి. తాజాగా హాఫ్ షోల్డర్ ఫ్రాక్‌లో కృతి అందాల ఎలివేషన్ యువతరంలో గుబులు పెంచుతోంది. మెరూన్ కలర్ ఫ్రాక్ ధరించిన కృతి, వీ లుక్ లో తన అందాలను ఎలివేట్ చేసింది. ఇక ఆ మెడలో లైట్ వెయిట్ పెండెంట్ ఎంతో అందంగా కనిపిస్తోంది. కృతి తనకు ఎలాంటి సినిమాల్లో నటించాలనుంది? అనేది ప్రశ్నిస్తే, దేవదాస్ రీమేక్ లో నటిస్తానని సమాధానమిచ్చింది.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com